క్లుప్తంగా

నాణ్యమైన ఆహారం అందించాలి



బాధితులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పునరావాస కేంద్రాల్లో వసతి పొందుతున్న ముంపు బాధిత ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పునరావాస కేంద్రాలలో ఉంటున్న ప్రజలు వారి ఇళ్లకు వెళ్లే వరకు అన్ని సౌకర్యాలూ కల్పించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నరేష్, రవికుమార తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అవసరం

బూర్గంపాడు: సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం లక్ష్మీపురం ప్రధానకూడలిలో స్థానిక వ్యాపారులు, గృహ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. ప్రతి షాపు యజమానిని బాధ్యతగా తమ షాపు ముందు సీసీ కెమెరాను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సై రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపాడు: గోదావరి వరదలకు కోతకు గురైన రహదారులలో వాహనాలను నడిపే టప్పుడు అప్రమత్తంగా ఉండాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ సూచించారు. బూర్గంపాడు-కుక్కునూరు రహదారిలో గోదావరి వరదకు కోతకు గురైన రాష్ట్రీయ రహదారిని ఆదివారం ఆయన పరిశీలించారు. రోడ్డు పూర్తిగా కోతకు గురైన పరిస్థితుల్లో వాహనదారులు నెమ్మదిగా, ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించి ముందుకు వెళ్లాలన్నారు.అదే విధంగా వరదనీరు చేరిన రహదారులు బురదతో ఉన్నాయని, ఆ ప్రాంతాలలో వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ఎస్సైలు రాజ్‌కుమార్, నాగభిక్షం, పోలీసులు ఉన్నారు.

తుమ్మలకు వినతిపత్రం

దమ్మపేట: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని గండుగుపల్లి గ్రామంలో తుమ్మలను ఉపాధి హామీ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. సెర్ప్ కాంట్రాక్ట్ ఉద్యోగులు లాగే తమను కూడా క్రమబద్ధీకరించి, పే స్కేల్‌ను వర్తింపచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. తుమ్మల సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఉద్యోగులు సుధాకర్‌రావు, పట్నాయక్, జలీల్ ఖాన్, రాఘవ, రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

గుండాల: భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను, ముంపునకు గురైన గ్రామాల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. దెబ్బతిన్న పంటలపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు సర్వేలు నిర్వహించి పంట నష్టం చెల్లించాలని, వర్షాలతో కూలిపోయిన ఇళ్ల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్యలు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి గార్లపాటి పవన్‌కుమార్, వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో చర్లలో చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం ములకలపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక హాస్టల్ సందర్శించిన వారు మాట్లాడారు. సీఐటీయూ మండల కార్యదర్శి నిమ్మల మధు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన అంబటికర్ర శ్రీనివాస్, తాటిపాముల రమేష్, నూతలపాటి వెంకటేష్, తుపాకుల రాము, సంగు సాంబయ్య ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, పాటి మన్మథరెడ్డి, రామగిరి భాస్కర్, కాసరబాద సందీప్, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

రహదారులపై తొలగిన వరద

- బురదమన్నుతో తేలిన రోడ్లు
- చర్లలో ఇళ్లకు చేరుతున్న బాధితులు
- గోదారి తగ్గుతుండడంతో ఉపశమనం



శనివారం సాయంత్రం ముంపులో ఉన్న భద్రాచలంలోని జాతీయ రహదారి



ఆదివారం సాయంత్రానికి రహదారిపై తొలగిపోయిన వరద

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణ శివారులోని కూనవరం రోడ్డులోని జాతీయ రహదారిపైకి వచ్చిన వరద నీరు ఆదివారం సాయంత్రానికి తగ్గిపోయింది. శనివారం సాయంత్రం వరకు గోదావరికి ఉధృతి పెరుగి రహదారిని ముంచిన గోదావరి.. 24 గంటల్లో తగ్గుముఖం పట్టింది. దీంతో రోడ్డుపైకి వచ్చిన వరద నీరు తొలగిపోయింది. కాని రోడ్డుపై బురద ఉండడంతో రాకపోకలకు అధికారులు అనుమతించ లేదు.

చర్ల: గోదావరి ఉధృతి తగ్గుతుండడంతో పునరావాస కేంద్రాలలో మూడు రోజుల పాటు తల దాచుకున్న బాధితులు మెల్లగా ఇళ్ల బాట పడుతున్నారు. ఆదివారం తెల్లవారు జాము నుంచి తగ్గుముఖం పట్టిన గోదావరి వరద.. ఊళ్లను, ఇళ్లను వదలిపోతుండడంతో పునరావాస కేంద్రాల్లో ఉన్న జనం ఇళ్లబాట పట్టారు. ఈ క్రమంలో మండలంలోని 12 ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో మూడు రోజుల పాటు ఉన్న 2734 మందిలో మూడో వంతు జనం ఇళ్ల దారి పట్టారు. అదే విధంగా ప్రధాన రహదార్లను సైతం ముంచెత్తిన వరదనీరు రహదార్లపై నుంచి వైదొలగడంతో ప్రధాన రహదార్లపై నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి.

దుమ్ముగూడెం: గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు గోదావరికి భారీ వరద చేరి రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. వరదలతో మండలంలోని తూరుబాక, బుర్రవేములా, రేగుబల్లి గ్రామాల్లోని చర్ల-భద్రాచలం రహదారి నీట మునిగి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. అయితే ఆదివారం గోదావరి వరద తగ్గడంతో రాకపోకలు యథాతథంగా నడుస్తున్నాయి. గోదావరి వరద ఉన్నంత సేపు పోలీసులు ఆ రహదారి గుండా ఎవరినీ వెళ్లనీయకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ములకపాడు వయా లచ్చిగూడెం, బొజ్జికుప్ప, మారాయిగూడెం, చెరుపల్లి మీదుగా ట్రాఫిక్‌ను డైవర్షన్ చేశారు. రహదారి క్లియర్ కావడంతో చర్ల-భద్రాచలం ప్రధాన రహదారిపై ఎటువంటి ఇబ్బందులూ లేకుండా రాకపోకలు సాగుతున్నాయి.

పార్టీని బలోపేతం చేయాలి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కార్యకర్తలకు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం అశ్వారావుపేటలోని దొంతికుంట, వినాయకపురానికి చెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి నక్కా రాంబాబు, గుమ్మళ్ల మహేష్, చాతూకురి శివకృష్ణ, ముళ్లగిరి నవీన్ తోపాటు మొత్తం 30 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్‌ఎస్ నాయకులు బండి పుల్లారావు, మందపాటి మోహన్‌రెడ్డి, జేకేవీ రమణారావు, సంకా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, యూఎస్ ప్రకాశ్, కాసాని చంద్రరావు, బిర్రం వెంకటేశ్వరరావు, తాడేపల్లి రవి, సీహెచ్ వెంకటనరసింహం, జుజ్జురి వెంకన్న పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

దమ్మపేట: మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేసిన స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, పలు కుటుంబాలను పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని ఆసన్నగూడెం, నాగుపల్లి, ఆర్లపెంట గ్రామాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా ఆసన్నగూడెం గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మోరంపూడి సత్యాన్ని పరామర్శించారు. నాగుపల్లి గ్రామంలో పానుగంటి వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవలే మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, సోడెం గంగరాజు, మల్లేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



దెబ్బతిన్న ఎల్చిరెడ్డిపల్లి ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు



మణుగూరురూరల్: మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య

పినపాక: ప్రభుత్వం స్పందించి ముంపు బాధితులను ఆదుకోవాలని, వరదలకు, భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, చెరువులను వెంటనే మరమ్మతులు చేయించాలని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఎల్చిరెడ్డిపల్లి ప్రధాన రహదారిని ఆయన పరిశీలించారు. అనంతరం మండల్ అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, రైతుల పంట పొలాలు దెబ్బతినకుండా గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: గోదావరి వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మణుగూరులో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాలను సందర్శించి బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే వరదలకు చినరాయిగూడెం, కమలాపురం, అన్నారం, రామానుజవరం, పగిడేరు తదితర గ్రామాల ప్రజలు ముంపు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు సంభవించినప్పుడల్లా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారే తప్ప.. ముంపు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని, పరిహారం చెల్లించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, దుర్యాల సుధాకర్, అక్కి నరసింహారావు, ఎస్‌కె.సర్వర్, సర్పంచ్ బాడిశ సతీష్, ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, మంగి వీరయ్య, ఉమర్, బి.వీరస్వామి, ఎస్‌వి.నాయుడు, తోట రమేష్, కె.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలో గోదావరి వరదతో ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి డిమాండ్ చేశారు. ఆదివారం మంగ్వాయిబాడ్వ పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది ముంపు బాధితులకు నష్ట పరిహారంతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తామన్న హామీ నేటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలి

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన వెనుకబడిన మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ బాబాజీ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 14 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు 21 నుంచి 55 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విప్‌కు ఉద్యోగుల వినతి

మణుగూరురూరల్: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగులు ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంతారావుకు వారు పలు సమస్యలను విన్నవించారు. కారుణ్య నియామకాల్లో భాగంగా కొత్తగా నియమితులైన పంచాయతీరాజ్ ఆఫీస్ సబార్డినేటర్లలో ఉన్నత విద్యార్హతలు కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విప్ రేగా కాంతారావు అందజేశారు.

విప్‌ను కలిసిన ఎస్సై

అశ్వాపురం: అశ్వాపురానికి నూతనంగా వచ్చిన ఎస్సై దొడ్డా తిరుపతిరావు ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావును మర్యాదపూర్వకంగా కలిశారు. మణుగూరు పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విప్‌ను కలిసిన ఎస్సై పుష్పగుచ్ఛం అందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఎస్సై తిరుపతి రేగా కాంతారావుకు తెలిపారు.

అన్నదానం

అశ్వాపురం: మండల కేంద్రంలోని ఆరోఫీ రోషిని వృద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ పోగ్రాం క్రింద వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆశ్రమం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాజుల పూర్ణచంద్రరావు, కార్యదర్శి మీరా హుస్సేన్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబూరావు ఘట్టమనేని జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ కముజు చంద్రమోహన్, బేతంచర్ల వెంకటేశ్వరావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



సీత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీటీసీ నాగమణి

ములకలపల్లి: వాగు ఉధృతికి గల్లంతై, మృతి చెందిన కుంజా సీత కుటుంబాన్ని ఆదుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కుమ్మరిపాడు గ్రామానికి చెందిన కుంజా సీత, కూతురు కొర్సా జ్యోతి స్థానికులతో కలిసి వరినాట్లు వేసి తిరిగి వచ్చే సమయంలో పాములేరు వాగు ప్రవాహానికి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతి చెందిన సీత మృతి చెందగా.. ఆ కుటుంబాన్ని జెడ్పీటీసీ నాగమణి సందర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నల్లమోతు వెంకటేశ్వరకావు, చిన్న వెంకటయ్య, ఊకే శేఖర్, కట్టం చిన్ననాగులు తదితరులు ఉన్నారు.

మణిపూర్ ఘటనపై శాంతిర్యాలీ



పినపాక: ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు

చండ్రుగొండ: మణిపూర్ ఘటనను నిరసిస్తూ పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ క్రైస్తవులు, క్రీస్తు మందిరాలు, ముస్లింలపై మతోన్మాద శక్తుల దాడులు పెచ్చుమీరుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ దాడులపై కేంద్రప్రభుత్వం మౌనం వహించడం సరికాదన్నారు. ఇప్పటికైనా మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కె.యోసురత్నం, ఎస్.లాజరస్, టి.ఆంతోని, కె.జడ్సన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక: మణిపూర్ ఘటనలో స్త్రీలపై జరిగిన అత్యాచార ఘటన ఖండిస్తూ మండల క్రైస్తవుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాంతియుత ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రం నుంచి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని నినాదంతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ.. స్త్రీలను నగ్నంగా ఊరేగించడం అనాగరికమైన చర్యగా అభివర్ణించారు. ఘటనలో 250 ప్రార్థన మందిరాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి శ్రమదానం



మరమ్మతులు చేస్తున్న యువకులు

అశ్వారావుపేటరూరల్: వరద ప్రవాహంతో వాగులో కూరుకుపోయిన తాగునీటి పథకం మోటారును యువకులు శ్రమదానంతో బాగు చేసుకుని తాగునీటి సమస్యను ఆదివారం పరిష్కరించారు. అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి తాగునీటిని అందించే మోటారు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ప్రవాహానికి ఇసుకలో కురుకుపోయి మొరాయించింది. దీంతో గ్రామానికి తాగునీటి సరఫరా నిలిచిపోగా, ప్రజలు అవస్థలు పడుతున్నారు. దాంతో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు సర్పంచ్ కొడిమి సీత, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇక తమ సమస్యను తామే పరిష్కరించుకోవాలని గ్రామ యువకులు నిర్ణయించుకుని వాట్సాప్ గ్రూపులో పెట్టారు. దీనిని చూసిన గ్రామస్తులు స్వయంగా వాగు ఇసుకలో కూరుపోయిన మోటారును శ్రమదానం చేసి బయటకు తీశారు. ఆ తర్వాత దానిని ట్రాక్టరులో గ్రామానికి తీసుకుచ్చి వారే మరమ్మతులు చేసి, తాగునీటి సరఫరాను పునఃరుద్ధరించుకున్నారు.

ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు

మణుగూరురూరల్: మణుగూరులోని పూలమార్కెట్ ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ దుస్సా సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై షుగర్, బీపీ పరీక్షలు చేశారు.

షుగర్ అధికంగా ఉన్న వారికి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. అలాగే లయన్స్ క్లబ్ లెజెండ్స్ ఆధ్వర్యంలో సురక్షాబస్టాండ్ ప్రాంతంలో హంగర్ రిలీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించి 150మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్ రావు, కార్యదర్శి మీరాహుస్సేన్, కోశాధికారి అడబాల నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ లెజెండ్స్ అధ్యక్షుడు కుడితిపూడి కృష్ణకిషోర్, కార్యదర్శి నెట్టెం రాధాకృష్ణ, క్లబ్ సభ్యులు బేతంచర్ల వెంకటేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కూరాకుల శ్రీనివాస్, అసిరి నాయుడు, నాదెండ్ల ముత్యాలరావు, గంటా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



ములకలపల్లి: సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న కనకయ్య

ములకలపల్లి: మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మల్టీపర్పస్ పేరుతో అన్నిరకాల పనులు చేయిస్తూ, కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. న్యాయమైన జీపీ కార్మికుల డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అన్నవారపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, గడ్డం వెంకటేశ్వర్లు, జీపీ వర్కర్లు, వర్కా రుక్మాంగధరరావు, అవులూరి రాంబాబు, గంటా శ్రీను, చిక్కుల శ్రీను, కొక్కెరగడ్డ సతీశ్, ఒగ్గెల దారయ్య, చనగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్నదానం

అశ్వారావుపేటరూరల్: తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని సమ్మె శిబిరంలో అశ్వారావుపేటకు చెందిన తరిగొప్పుల సూర్యనారాయణ(నాని), మిత్రబృందం ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు భోజనాన్ని అందించారు.

అప్రమత్తంగా ఉండాలి

అన్నపురెడ్డిపల్లి: సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్యాధికారిణి తన్మయి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని మైబుబ్‌నగర్ గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆమె గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిశుభ్రమైన నీరు మాత్రమే తాగాలని, మురుగునీరు నిల్వ లేకుండా, దోమలు పుట్టకుండ, కుట్టకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన ర్యాపిడ్ ఫీవర్ సర్వేను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేశ్వరరావు, హెచ్‌ఈఓ కృష్ణయ్య, హెచ్‌ఎస్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బాలుర హాస్టళ్లలో వైద్యశిబిరం

మణుగూరురూరల్: మండలంలోని ఎస్సీ, ఎస్టీ బాలుర హాస్టళ్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాలు నిర్వహించారు. శిబిరంలో వైద్యాధికారి శివకుమార్ 115మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పొడి దుస్తులు ధరించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, సుమ, రవి, వేఘనలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ



కరకగూడెం: బాధితులకు దుప్పట్లు, చీరలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భద్రాచలంటౌన్: పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న మాలమహానాడు నాయకులు



గుండాల: నిత్యావసర సరుకులను అందిస్తున్న మాడె మంగయ్య

కరకగూడెం: వరద ప్రభావిత ప్రాంతాలకు అన్ని విధాలుగా బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని మండల ఎంపీపీ రేగా కాళిక అన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతలైన రఘునాథపాలెం నర్సంపేటకాలనీ, తాటిగూడెం విప్పుచెట్టుగుంపు, కరకగూడెం ఎస్సీ కాలనీల్లో కరకగూడెం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పరిశీలించి, సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద బాధిత 80 కుటుంబాలకు చీరలు, దుప్పట్లు అందజేశారు. అలాగే మండల కోఆప్షన్ సభ్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కొమరం రాంబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు పోలెబోయిన నర్సింహారావు, కొమరం విశ్వనాథం, పాయం నరసింహారావు, ఉపసర్పంచ్ జాడి నాగరాజు, మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ రావుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని అధిక వర్షాలతో ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు మండల కేంద్రానికి వ్యాపారి మాడె మంగయ్య ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేవారు. రూ.40 వేల విలుచేసే బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులు అందించారు. సాయనపల్లిలో 14 కుటుంబాలకు, నర్సాపురంలోని 6 కుటుంబాలకు ఈ సరుకులు అందించారు. ఎంపీపీ ముక్తి సత్యం, జెడ్పీటీసీ రామక్క, సర్పంచ్ సీతారాములు, పూనెం సమ్మయ్య, తహసీల్దార్ నాగదివ్య, ఎంపీఓ వలీ, ఎస్సై రాజశేఖర్, ఎన్డీ నాయకులు మధు, మానాల సతీష్, ప్రణీత్, ఇల్లందు అప్పారావు, నాగరాజు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నా అరుణాచలం ఆలయ వ్యవస్థాకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో గోదావరి వరద బాధితులకు ఆదివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. కూనవరం మండలం టేకుల బోరు గ్రామంలో వరద ముంపునకు గురై నిరాశ్రయులందరూ తూర్పు గోదావరి జిల్లా పైడిగూడెం గ్రామంలో ఆశ్రయం పొందారు. ఆశ్రయం పొందుతున్న సుమారు 200 కుటుంబాలకి బియ్యం, నూనె, కూరగాయాలను వితరణ చేశారు. కార్యక్రమంలో రవి, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని గోదావరి ముంపు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడ పొలురాజు ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చల్లగుళ్ల నాగేశ్వరరావు, భవాని శంకర్, లీలావతి, సీతామహాలక్ష్మి, హరీష్, శ్యామ్, దుర్గ పాల్గొన్నారు.